
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
గురువారం 30 మే 2024 10పేజీలు



## పచ్చిరొట్ట ఎరువుల కోసం
# రైతన్నల పడిగాపులు

సూర్య,రాయికల్



- విత్తనం విత్తే సీజన్ ముగుస్తున్న.. అందని విత్తనాలు
- ఆందోళనలో అన్నదాతలు
- జిల్లాకు వచ్చింది జీలుగులే,
- రైతుల దరి చేరని పెసరు,జనుము విత్తనాలు
- బ్లాకులో భారీగా దండుకుంటున్న వ్యాపారస్తులు

2 లో..



## నేటి నుండి కొండగట్టు
# పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాలు..



- భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు..

సూర్య మల్యాల

మల్యాల మండలం కొండగట్టు (ముత్యంపేట) లో ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయంలో నేటి నుండి పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాలు నేటి నుండి ఒకటవ తారీఖు వరకు జరగనున్నాయి. దీంతో కొండగట్టు కాషాయం కానుంది..

2 లో..





# అంగన్వాడీలను ఆదర్శంగా తీర్చిదిద్దండి..

- సీడీపీఓలు, సూపర్వైజర్లు పనితీరును మెరుగు పరుచుకోవాలి..
- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు..
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

2 లో..

సూర్య తిమ్మాపూర్

సీడీపీవోలు, సూపర్వైజర్లు అత్యుత్తమ సేవలందిస్తూ అంగన్వాడీ కేంద్రాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. బాధ్యతయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. బుధవారం (మిగతా 2లో)



## రాష్ట్రంలోనే తొలి కేజీ పీజీ క్యాంపస్‌లో...
# బీసీ హాస్టల్ ప్రారంభమయ్యేనా....!

సూర్య గంభీరావుపేట

- కేజీ టు పీజీ పై ఆసక్తి...
- హాస్టల్ వసతి లేక విద్యార్థుల వెనుకడుగు...
- ప్రవేశాల కొరకు పోరుగు జిల్లాల విద్యార్థులు...
- ఇంటిగ్రేటెడ్ హాస్టల్ వసతి కల్పించాలని కోరుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు...

8 లో..



# పచ్చిరొట్ట ఎరువుల కోసం రైతన్నల పడి గాపులు

**సూర్య,రాయికల్**

పుడమి తల్లికి రక్షణగా..రసాయన ఎరువుల భక్షణ గా.. పంటల దిగుబడికి దిట్టగా అన్నదాతలకు అండగా ఉండే పచ్చి రొట్ట ఎరువుల కోసం రైతన్నలు పడి గాపులు కాస్తున్నారు.ప్రతి ఏటా ఖరీఫ్ సాగుకు ముందు రైతులు పొలాల్లో పచ్చిరొట్ట ఎరువు నాట్లు వేసుకుని భూమిలో కలియదున్నుకుని సేంద్రియ ఎరువును పంటలకు అందించు కుంటున్నారు. తొలకరి వర్షాలు కురుస్తుండడంతో రైతులు పచ్చిరొట్ట ఎరువు సాగుకు సన్నద్ధమవుతున్నారు. రైతన్నలు హలాలు పట్టి దుక్కులు దున్నుకొని విత్తనాలు విత్తెందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ అందుబాటులోకి విత్తనాలు లేకపోవడంతో జిల్లాలో రైతులు ఆందోళన చెందుతున్నారు. జగిత్యాల జిల్లాలో ఇప్పటికి వ్యవసాయ కార్యాలయాలకు రాయితీ పచ్చిరొట్ట ఎరువు విత్తనాలు అరకొరగానే అందాయి.దీంతో విత్తనాల కోసం రైతులు ఆగ్రోస్ కేంద్రాలు విత్తన లైసెన్సుల దుకాణాల చుట్టూ తిరుగుతున్నారు. జగిత్యాల జిల్లాలో కేవలం కొన్ని మండలాలకు మాత్రమే విత్తనాలు సరఫరా కాగా మిగతా మండలాలకు విత్తనాలు రాకపోవడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు.జిల్లాలోని రాయికల్, మల్యాల, కోరుట్ల,మండలాలకు మాత్రమే జీలుగు విత్తనాలు తక్కువ స్థాయిలో అందినట్లు సమాచారం. జిల్లాలోని జగిత్యాల,ధర్మపురి,మెట్ పల్లి, ఇబ్రహీంపట్నం,మల్లాపూర్,మేడిపల్లి,గొల్లపల్లి సారంగాపూర్, బుగ్గారం, వెలగటూరు, ఎండపల్లి మండలాలకు ఇప్పటికీ పచ్చిరొట్ట విత్తనాలు జీలుగు,జనుము ఇంకా అందలేదు.జిల్లా అధికారుల అంచనాల ప్రకారం 16,760 క్వింటాళ్ల పచ్చి రొట్ట ఎరువులు అవసరం ఉన్నట్లు ప్రభుత్వానికి నివేదిక పెట్టగా, ప్రస్తుతం కేవలం జిల్లా వ్యాప్తంగా 7137 క్వింటాళ్ల జీలుగు, జనుము విత్తనాలు మాత్రమే అందినట్లు సమాచారం. అంటే జిల్లాకు 50 శాతం



విత్తనాలు కూడా అందలేదు.దీంతో రైతులు ఖరీఫ్ కాలం లో పచ్చిరొట్ట విత్తనాలు విత్తే సమయం ముగుస్తున్న,ఇంకా విత్తనాలు అందకపోవడం పట్ల రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.జిల్లాలో కేవలం జీలుగు,జనుము విత్తనాలు తప్ప,పెసరు విత్తనాలు అసలు అందడమే లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**పుడమికి రక్ష..దిగుబడిలో దిట్ట.. పచ్చి రొట్ట.**

జిల్లాకి అనువైన పచ్చిరొట్ట ఎరువు రకాలు ప్రధానంగా మూడు ఉన్నాయి.జీలుగ, పెసరు,జనుము పచ్చిరొట్ట ఎరువును శాస్త్రవేత్తలు సిఫారసు చేస్తున్నారు.ప్రధానంగా వరినాట్లు వేసే పంట పొలాల్లో ఈ పచ్చిరొట్ట ఎరువు నాటుకుని 45-55 రోజుల తరువాత భూమిలో కలియదున్నుకోవడం వల్ల పంటలకు అవసరమైన నత్రజని,భాస్వరం,పొటాష్ పూర్తి స్థాయిలో అందుతుంది.వ్యవసాయ పంట భూముల్లో మితిమీరిన రసాయన ఎరువులు వాడడం వల్ల నేలలో పంటలకు మేలుచేసే సూక్ష్మజీవులు నశిస్తున్నాయి.నేలలో భూసారం తరిగిపోతున్నది. భూమిలో పోషకాల లోపం,చీడపీడల తాకిడి పెరిగిపోతున్నది.దీంతో నేలలో సహజ భౌతిక లక్షణాలు దెబ్బతిని వాతావరణ కాలుష్యం అధికమవుతోంది.ఈ సమస్యలన్నింటినీ అధిగమించేందుకు రైతులు సమగ్ర పోషకాల యాజమాన్యంలో ప్రధానంగా పచ్చిరొట్ట పైర్ల పెంపకం చాలా కీలకం.పచ్చిరొట్ట పెంపకం వల్ల భూసారం పెరుగుతోంది.రైతులు ఖరీఫ్ సాగుకు ముందు వ్యవసాయ భూముల్లో వేసవి దుక్కులు చేసుకుని, పచ్చిరొట్ట ఎరువు పైర్లు వేసుకుంటున్నారు.దీంతో పచ్చిరొట్ట ఎరువు పెట్టుకున్న పంట పొలాల్లో నాటిన పంటల నుంచి నాణ్యమైన అధిక దిగుబడులు లభిస్తున్నాయి. దీంతో పచ్చిరొట్ట ఎరువుల పెంపకానికి రైతులు ఆసక్తి చూపుతున్నారు.

**రైతుల దరిచేరని రాయితీ విత్తనాలు**

భూసారాన్ని పెంపొందించే పచ్చిరొట్ట ఎరువు విత్తనాలను ప్రభుత్వం ఏప్రిల్ ఆఖరి వారంలోను, మే నెల చివరి వరకు రాయితీపై పంపిణీ చేయాల్సి ఉండగా,నేటికీ సరిపడా విత్తనాలు రాకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.తొలకరి వర్షాలు కురిసిన వెంటనే రైతులు వేసవి దుక్కులు చేసుకుని పచ్చిరొట్ట ఎరువు నాట్లు వేసుకోవడం ఆనవాయితీ. ఈ ఏడాది తొలకరి వర్షాలు కురుస్తుండడం,నాట్లు వేసుకునేందుకు విత్తనాలు లేక రైతులు ఇబ్బంది పడుతున్నారు.

**బ్లాక్ లో భారీగా దండుకుంటున్న వ్యాపారులు..?**

ప్రభుత్వం సరైన సమయానికి పచ్చి రొట్ట విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచకపోవడంతో దీనిని ఆసరాగా చేసుకున్న వ్యవసాయ దుకాణ వ్యాపారులు పచ్చిరొట్ట ఎరువులను బ్లాకులో విక్రయిస్తూ రైతుల నుండి భారీగా దోచుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.కొందరు వ్యాపారులు గతంలో మంజూరైన రాయితీ విత్తనాలు పెసరు,జీలుగు జనుము రైతులకు ఇవ్వకుండా నిలువ చేసుకొని, ప్రస్తుతం అధిక రేట్లకు విక్రయిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికైనా ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జిల్లా ఉన్నతాధికారులు స్పందించి రైతులకు పచ్చి రొట్ట ఎరువులు అందుబాటులో ఉండేందుకు చర్యలు చేపట్టాలని, బ్లాకులో విత్తనాలు విక్రయిస్తున్న వ్యాపార సంస్థలపై తనిఖీలు చేపట్టి,రైతులకు న్యాయం చేయాలని రైతు సంఘం నాయకులు కోరుతున్నారు.

# నేటి నుండి కొండగట్టు పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాలు..

**సూర్య మల్యాల**



కొండగట్టు పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాలకు అంజన్న మాల ధరించిన స్వాములు పలు రాష్ట్రాల నుండి భక్తులు, స్వాములు లక్షలాదిగావచ్చే అవకాశం ఉంది. ప్రతి ఏటాలక్షకు పైగా భక్తులు మాల ధరించిన స్వాములు ఆలయానికి వచ్చి దర్శనం చేసుకుంటున్నారు. మాల విరమణ చేయుటకు దీక్ష మండపయునందు నాలుగు రోజుల గాను దాదాపుగా300 మంది పైగా అర్చకులను ఏర్పాటు చేశారు దీక్ష స్వాములకు తలనీలాల కోసం మూడు చోట్ల ప్రత్యేక స్థలాలను ఏర్పాటు చేశారు బొజ్జ పోతన్న జె.యాన్ యు టి .కొండ కింద వరకు 28 చోట్ల మంచినీటి వసతులు కల్పించారు జయంతి ఉత్సవాలకు వచ్చే భక్తుల వాహనాల కోసం ఏడు చోట్ల ప్రత్యేక పార్కింగ్ ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ప్రాంగణంలో చలువ పందిర్లు తో పాటు భక్తులు స్వాములు స్నానాలు చేసేందుకు కోనేరులో మంచినీటిని నింపారు.. మూడు రోజులపాటు జయంతి ఉత్సవాలు జరగనున్న దృష్ట్యా ఆలయ ప్రాంగణమంతా సిబ్బందిచే చెత్తాచెదారం లేకుండాశుభ్రపరిచారు.. . ఆరోగ్య సమస్యలు వస్తే ప్రాథమికంగా చికిత్స చేసేందుకు వైద్య సిబ్బందిని నియమించారు. స్వామి మాలధరణ ధరించిన స్వాములు మాల విరమణ చేసుకునేందుకు ప్రత్యేక టికెట్ల కౌంటర్లు ఏర్పాటు చేసి ప్రత్యేక గదులను ఏర్పాటు చేశారు...భక్తులు అంజన్నను దర్శించుకునేందుకు చలువ పందిళ్ళ కింద క్యూ లైన్ పద్ధతి పాటించే విధంగాపైపులను ఏర్పాటు చేశారు..ఆలయ పరిసర ప్రాంతాల్లోఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా ట్రాఫిక్ తో ఇబ్బందులు లేకుండా పోలీసు సిబ్బందిని నియమించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని ఆలయ ఈవో చంద్రశేఖర్ తెలిపారు.

# ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ పట్టణంలో బుధవారం జిల్లా వ్యవసాయ అధికారి బత్తిన శ్రీనివాస్, సహాయ వ్యవసాయ సంచాలకులు కటంగూర్ రణధీర్ కుమార్, కరీంనగర్ అర్బన్ వ్యవసాయ అధికారి హరిత,మండల వ్యవసాయ అధికారి కరీంనగర్ రూరల్ సత్యం, మండల వ్యవసాయ అధికారి కొత్తపల్లి రంజిత్ లుపచ్చిరొట్ట విత్తనాల కౌంటర్లు డీసీఎంఎస్, కరీంనగర్, కేడీసీసీబీ, కరీంనగర్ , పత్తి విత్తనాల కొరకై మహేశ్వర అగ్రో ఏజెన్సీస్, మహేశ్వర ఎంటర్ప్రైసెస్, గణేష్ ఆగ్రో ఏజెన్సీస్, మాధవ ఏజెన్సీస్, రైతు ఏజెన్సీస్ షాపులు తనిఖీ చేసారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు జిల్లాలో 4500 క్వింటాళ్ల పచ్చిరొట్ట విత్తనాలకు గాను 2200 క్వింటాళ్ల విత్తనాలు వచ్చాయి.రెండు రోజుల్లో మిగితా మొత్తం విత్తనాలు అందుబాటులోకి వస్తాయని, రైతులెవరికి పచ్చిరొట్ట విత్తనాల కొరకు ఇబ్బంది ఉండదని తెలియజేశారు. ప్రస్తుత వానాకాలం 2024 కి గాను 120000 పత్తి విత్తనాల ప్యాకెట్లు సిద్ధంగా ఉన్నాయని మన జిల్లా విస్తీర్ణంకు మనకు 110000 ప్యాకెట్లు అవసరం అవుతాయని కొరత ఉండదని తెలియజేశారు. రైతు పలానా పత్తి విత్తనాలే కావాలని అడగడం వలన డీలర్లు రైతులను మోసగించే ప్రమాదం ఉన్నదని, ఏ రకం పత్తిఅయినా సరే మంచి సాగు యాజమాన్య పద్ధతుల ప్రకారం మంచి దిగుబడులు వస్తాయని, ఒకే రకం పత్తి కొరకు ఆరాట పడవద్దని రైతులను చైతన్య పరచనైనది. అలాగే వరి, మొక్కజొన్న, కంది, పెసర అన్ని రకాల పంట విత్తనాలు మార్కెట్లో సిద్ధంగా ఉన్నాయని రైతులకు భరోసా ఇవ్వడమైనది.

# అంగన్వాడీలను ఆదర్శంగా తీర్చిదిద్దండి..

*(మొదటి పేజీ తరువాయి)*

తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీలోని దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రంలో జిల్లాలోని సీడీపీవోలు, ఏసీడీపీలు, సూపర్వైజర్లు, ఎంపిక చేసిన అంగన్వాడీ టీచర్లు, పోషణ అభియాన్ సిబ్బందికి ప్రీస్కూల్ (ఎన్సిఎఫ్ఎఫ్ఎస్) పై ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడు తూ అంగన్వాడీ కేంద్రాల బలోపేతం పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. చిన్నారులకు ఆటపాటలతో నాణ్యమైన విద్యను అందించాలని పేర్కొన్నారు. టీచర్లు తల్లులతో తరచూ మాట్లాడుతూ చిన్నారుల యోగా క్షేమాలు తెలుసుకోవాలని, తద్వారా అంగన్వాడి కేంద్రాలపై మంచి అభిప్రాయం కలుగుతుందని పేర్కొన్నారు. సీడీపీఓలు సూపర్వైజర్లు పనితీరు మరింత మెరుగుపరచుకోవాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే మాత్రం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విధుల నిర్వహణపైనే దృష్టి సారించాలని, బాధ్యతాయుతంగా పనిచేయాలని పేర్కొన్నారు. చిన్నారులు, గర్భిణీలు, కిశోర బాలికల సంపూర్ణ ఆరోగ్యానికి కృషి చేయాలని తెలిపారు. చిన్నారుల హాజరు శాతాన్ని పెంచేందుకు కష్టపడి పని చేయాలని సూచించారు. అంగన్వాడీల పనితీరు బాగుంటేనే



ప్రభుత్వ పాఠశాలల్లో హాజరు శాతం పెరుగుతుందని తెలిపారు. విద్యార్థులు చదివేందుకు ఎక్కువగా ఆసక్తి చూపిస్తారని చెప్పారు. అంగన్వాడీల్లో విద్య పూర్తికాగానే చిన్నారులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా టీచర్లు చొరవ చూపాలని సూచించారు. ఒక పద్ధతి ప్రకారం విధులు నిర్వర్తిస్తే మంచి ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు. ఇంటింటా కుటుంబ సర్వేను తప్పుడు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. తద్వారా చిన్నారులు, గర్భిణీల వివరాలు తెలుస్తాయని తెలిపారు. గర్భిణీలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మంచి వైద్యం అందించే అవకాశం ఉంటుందని చెప్పారు. అన్నింటికీ ఈ డాటా సరిపోతుందని చెప్పారు. అంగన్వాడీల్లో బడిబాట కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించాలని పేర్కొన్నారు. ఇంటింటికీ తిరిగి తల్లిదండ్రులతో మాట్లాడి చిన్నారులను అంగన్వాడీల్లో చేర్పించాలని సూచించారు. వారం, వారం సీడీపీ వోలు అంగన్వాడీ టీచర్లతో సమావేశాలు నిర్వహిస్తూ పనితీరును తెలుసుకోవాలని తెలిపారు. అదేవిధంగా అంగన్వాడీల్లో హాజరు శాతం పెరిగేలా జిల్లా సమైక్య ప్రతినిధులతో సమావేశం నిర్వహించాలని సూచించారు. జిల్లాలోని 201 అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పనకు ఏదైనా అవసరం ఉంటే పరిశీలించి చెప్పాలని సిబ్బందిని ఆదేశించారు. పక్కాగా వివరాలు చెబితే నిధులు మంజూరు చేస్తానని వెల్లడించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా అంగన్వాడీలను తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. టీచింగ్, లెర్నింగ్ మెటీరియల్ ఉపయోగిస్తూ చిన్నారులకు మంచి విద్యను అందించాలని సూచించారు. చిన్నారులకు గర్భిణీలకు పోషకాహారం అందేలా ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అంగన్వాడీ టీచర్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. టీచర్లు, ఆయాల పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలని పేర్కొన్నారు. అంగన్వాడీల బలోపేతంతోనే మంచి ఫలితాలు వస్తాయని జిల్లా కలెక్టర్ సూచించారు. పలు అంశాలపై మాస్టర్ ట్రైనర్లు శిక్షణ ఇచ్చారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, సిడిపిఓలు సవిత, తిరుమల, సౌందర్య, లక్ష్మణ్ దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రం జిల్లా మేనేజర్ పీ జయశ్రీ, పోషణ్ అభియాన్ కోఆర్డినేటర్ నాగరాజు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య బద్ధంగా మున్నూరు కాపు సంఘ జిల్లా ఎన్నికలు నిర్వహిస్తాం

**- రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య పటేల్**

**సూర్య జగిత్యాల**

ప్రజాస్వామ్య బద్ధంగా మున్నూరు కాపు సంఘం ఎన్నికలు నిర్వహిస్తామని తెలంగాణ మున్నూరు కాపు సంఘము రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య పటేల్ అన్నారు.బుధవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో జిల్లా మున్నూరు కాపు మండల, గ్రామ సంఘాల ప్రతినిధుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య పటేల్ హాజరు కాగా జిల్లా అధ్యక్షుడు బాధినేని రాజేందర్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో కొండ దేవయ్య మాట్లాడుతూ రాష్ట్ర సంఘ అనుమతి లేకుండా వొడ్నాల రాజ శేఖర్ అనే వ్యక్తి తనకు తానే జిల్లా అధ్యక్షుడని, కార్యదర్శి రమణ అని ప్రకటించడాన్ని ఖండిస్తూ ఆ కార్యవర్గం చెల్లదన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికల నిర్వహణ కు కమిటీని ప్రకటించారు.



ఓటర్ల జాబితా తయారు చేయించి జిల్లాలోని అన్ని మండలాల వారు ఎన్నికల్లో పాల్గొనవచ్చన్నారు.ఎన్నికలు పూర్తి అయ్యి కొత్త బాడీ ఎన్నికయ్యేంత వరకు జిల్లా అధ్యక్షుడుగా బాధినేని రాజేందర్,ప్రధాన కార్యదర్శి బండారి రాజ్ కుమార్ కార్యవర్గమే కొనసాగుతుందన్నారు. ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యులుగా డాక్టర్ ఆరిగేల ఆశోక్,హరి ఆశోక్ కుమార్, కందుకూరి రవి బాబు,బైరం హరి కిరణ్, న్యాయవాది జంగిలి మల్లికార్జున్,కొలగాని శ్రీనివాస్,సాయిని పాపన్న,చెదలు సత్యనారాయణ, పడాల తిరుపతి,గంగం జలజ ను ప్రకటించారు.ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు బాధినేని రాజేందర్, కార్యదర్శి బండారి రాజ్ కుమార్,రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్,జిల్లా కోశాధికారి దీటి అంజయ్య పటేల్,కౌన్సిలర్లు పిట్ట ధర్మరాజు,కొలగాని సత్తన్న, పట్టణ, మండల ప్రతినిధులు రంగు గోపాల్,మార్గం నర్సారెడ్డి,చెదలు సత్యనారాయణ,నేళ్ల రాజేశ్వర్ రెడ్డి,గురునాథం మల్లారెడ్డి, అమిరిశెట్టి మల్లా రెడ్డి,ఎర్ర నర్సన్న,బొలిశెట్టి నారాయణ,నీరటీ గంగ రెడ్డి,పాదం తిరుపతి, ముద్దం గంగరాజం,పిట్ట లింగారెడ్డి,గాదె తిరుపతి, సిరిపురం రాజేశం,కౌడ వెంకటి,చిట్ల రవీందర్, భారతపు లింగారెడ్డి,సంఘ మండల ,గ్రామాల,పట్టణ ప్రతినిధులు పాల్గొన్నారు.

## దొడ్డు వడ్లకు 500, బోనస్ ఇవ్వాలి

**-బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కొత్తూరి స్వామి**

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రము లో బుధవారం రోజు బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కొత్తూరి స్వామి సూర్య పత్రిక తో ప్రత్యేకంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర శాసన సభ ఎన్నికల ముందు అనేక హామీలను ప్రజలకు ఇచ్చి అధికారం లోకి వచ్చింది అని అన్నారు. రైతులకు వరి ధాన్యానికి క్వింటాల్ కు (500) ఐదు వందల బోనస్ ఇస్తామని హామీ ఇచ్చి రైతుల ఓట్లు వేసుకొని ఇప్పుడు మాట మార్చడం అన్యాయం అని చెప్పారు. కేవలం సన్నపు వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామని ప్రభుత్వం చెబుతుంది అని విమర్శించారు.తెలంగాణ లో రైతులు నూటికి తొంబై ఐదు శాతం దొడ్డు వడ్లను మాత్రమే పండిస్తారు అని చెప్పారు. దొడ్డు వడ్లకు బోనస్ ఇవ్వకపోతే రైతులను మోసం చేసిన వారు అవుతారు అని అన్నారు. తక్షణమే ఇప్పటికైన ప్రభుత్వం పునరాలోచి%శీ%చి అన్ని రకాల వరి ధాన్యానికి క్వింటాల్ కు ఐదు వందల బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.రైతులకు రెండు లక్షల రుణమాఫీ వెంటనే చేయాలని, కోరారు. రైతులు వ్యవసా యానికి అన్ని ఏర్పాట్లు చేసుకుంటున్నారు కాబట్టి నకిలీ విత్తనాలు లేకుండా చూసుకోవాలని అధికారులకు, ప్రభుత్వాన్ని కోం ారు. ఎరువులు, యూరియా, లాంటి మందు బస్తాలు అన్ని పూర్తి స్థాయి లో రైతులకు సరిపడే విధంగా అందుబాటులొ ఉంచాలని, అన్ని రకాల విత్త నాలు, ఎరువులు,రైతులకు సబ్సిడీ తొ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీ నీ నెరవేర్చాలని కోరారు. లేని పక్ష ంలో రైతులకు అండగా ఉంటామని వారి పక్షాన పోరాటాలు ఉద్యమాలు చేస్తామని కొడిమ్యాల పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొత్తూరి స్వామి తెలిపారు.

## ప్రభుత్వ కళాశాలలో చేరండి...

**సూర్య ఇబ్రహీంపట్నం**

ప్రైవేటు కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాలలో విద్యాబోధన అందిస్తున్నట్లు ఇబ్రహీంపట్నం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సంజీవ్ తెలిపారు. బుధవారం ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో అధ్యాపకులు ఇంటింటికి తిరుగుతూ పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థు లను ప్రభుత్వ కళాశాలలో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. ప్రభుత్వ కళాశాలలో ప్రవేటు కళాశాలకు మించిన మెరుగైన వైద్య బోధన అందిస్తున్నట్లు తెలిపారు. ఉపకార వేతనాలు, ఉచితంగా పుస్తకాలు అందజేస్తున్నట్లు వివరించారు విద్యార్థులను ప్రభుత్వ కళాశాలల్లో చేరాలని కోరారు. ఎంపీసీ బైపీసీ సీఈసీ గ్రూపులలో ఇంగ్లీష్ మీడియం లో తరగతులు ప్రారంభమైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సంతోష్ కుమార్ నాగరాజు అహ్మద్ అనూష ప్రేమ్ కుమార్ రజిత తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా గంగమ్మ తల్లి బోనాలు

**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లా కేంద్రంలో బుధవారం గంగమ్మ తల్లి బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. గంగమ్మ తల్లికి జగిత్యాల పట్టణ పురవీధుల్లో ర్యాలీగా వెళ్లి బోనం సమర్పించారు. పట్టణంలోని వాణీ నగర్, బీట్ బజార్, తులసీ నగర్ ప్రాంతాల నుంచి గంగపుత్ర సంఘం మహిళల ఆధ్వర్యంలో ఇంటికో బోనం నెత్తిన ఎత్తుకుని ఘనంగా గంగమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ మహిళలతో ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. డీజే తో పాటు, డప్పు చప్పుళ్లతో ఊరేగింపుగా వెళ్లిన మహిళలు గంగమ్మ తల్లి ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాలు సమర్పించారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా బొగ శ్రావణి బోనమెత్తి ప్రత్యేక పూజలు చేశారు. బోనాల జాతర కార్యక్రమంలో అడువాల జ్యోతి లక్ష్మణ్ పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ సుఖంతోషాలతో ఆనందంగా ఉండాలని వర్షాలు సంవృద్ధిగా కురువాలని గంగమ్మ తల్లిని వేడుకున్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**సూర్య -కోరుట్ల**



లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల, లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల కోటి నవ దుర్గ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం జోన్ చైర్మన్ లయన్ అల్లాడి శోభ ప్రవీణ్ సౌజన్యంతో స్థానిక వాసవి కళ్యాణ భవనం,కోరుట్ల లో నిర్వహించడం జరిగింది.ఇట్టి శిబిరంలో మొత్తం 108 మందికి ఉచితంగా వైద్య సేవలు అందించడం జరిగింది. వారికి సుమారు 60 వేల రూపాయల వివిధ రకాల మందులు కూడా పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు వనపర్తి చంద్ర మోహన్ – రమ్య, కుందారపు మహేందర్ – ప్రేమలత, ట్రెసరర్ లు కొండ బత్తిని కృష్ణ ప్రసాద్ – రాధిక గార్లు పాల్గొన్నారు. ఇట్టి కార్యక్ర మంలోడాక్టర్ల బృందం క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ లయన్ డాక్టర్ దిలీప్ రావు , ఐఎంఏ మాజీ అధ్యక్షులు డాక్టర్ అనూప్ రావ్ – డాక్టర్ స్వీతి , లయన్ డాక్ట ర్లు రేగొండ రాజేష్ ఐఎంఏ అధ్యక్షులు – రేగొండ ప్రియాంక ,డాక్టర్ గంద్ర అన్వేష్ – డాక్టర్ శృతి , డాక్టర్ ఒడ్నాల నరేష్ వైద్య సేవలు అందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో లయన్ లీడర్స్ పి ఆర్ సి లు అల్లాడి ప్రవీణ్ – శోభ, ఆడెపు మధు – కమల, ఎలిమిల్ల ఉషాకిరణ్ – రజని, వడ్డేపల్లి శ్రీనివాసన్, పి జెడ్ సి లు పోతని ప్రవీణ్ కుమార్,గుంటుక సురేష్ బాబు ,మంచాల జగన్, లయన్ సభ్యులు ఏలేటి లక్ష్మారెడ్డి,శ్రీగద్దె నరేంద్ర, గుంటుక మహేష్, మండలోజు రవీందర్, పడాల నారాయణ గౌడ్, పిడుగు గుణాకర్ రెడ్డి, కొమ్ముల జలపతి రెడ్డి, కొత్త సునీల్ ,పోలాస రవీందర్,గంద్ర రాధిక తదితరులు పాల్గొన్నారు.

## చెరువులో గల్లంతైనా యువకుడి మృతదేహం లభ్యం

**సూర్య జగిత్యాల**



జగిత్యాల రూరల్ మండలం అంతర్గంలో లింగం చెరువులో గల్లంతైన యువకుడి మృతదేహం బుధవారం లభ్యం అయ్యింది. ముగ్గురు డిగ్రీ విద్యార్థులు మంగళవారం సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో సరదాగా ఈతకు వెళ్లి ఈత కొడుతుండగా నీటిలో ముగ్గురు మునిగిపోతుంటే అక్కడే ఉన్న అరుణ్ క్రాంతి అనే జాలరి మునిగిపోతున్న ఆ ముగ్గురిలో నుండి ఇద్దరిని కాపాడి బయట తీసుకురాగ పల్లె అభిషేక్ (18) నీటిలో మునిగి గల్లంతయ్యాడు. జగిత్యాల పట్టణంలోని వాణి నగర్ కు చెందిన మృతుడు డిగ్రీ ఫస్ట్ ఇయర్ చదువుతున్నాడు. వెంటనే సమాచారం అందుకున్న అగ్నిమాపక రెస్క్యూ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని గాలింపు చర్యలు చేపట్టారు. 15 గంటల తరువాత మృతదేహం లభ్యం అయ్యింది.

## పచ్చి రొట్ట విత్తనాల కోసం రైతులకు తిప్పలు

**- ఆధార్ కార్డులు,పాస్ బుక్ లో లైన్లో పెట్టి ఎండలో పడిగాపులు**

**- అధికారుల తీరుపై రైతుల అసహనం**

**సూర్య జగిత్యాల**



వర్షాకాలం ఖరీఫ్ పంటలు సాగు చేసేందుకు రైతులు సమ యాత్తం అవుతున్నారు. అందులో భాగంగా భూసా రాన్ని పెంచేందుకు ఉపయో గపడే పచ్చిరొట్ట ఎరువులకు డిమాండ్ బాగా పెరిగింది. ఈ క్రమంలో పచ్చిరొట్ట విత్తనాలు, ఎరువుల కోసం రైతులు పంపిణీ కేంద్రాల వద్ద బారులు తీరుతున్నారు. బుధవారం జగిత్యాల పట్టణంలోని బీట్ బజారు వద్ద గల ఆగ్రో సెంటర్ ముందు రైతులు పెద్ద ఎత్తున క్యూ కట్టారు. ఉదయం నుండి లైన్లలో ఉన్న రైతులు ఎండ వేడికి తాళలేక క్యూ లైన్స్ లో పాస్ బుక్కులు, ఆధార్ కార్డులను ఉంచారు. అయితే పచ్చి రొట్ట విత్తనాల కొరకు ఈ సారి కొత్తగా ఏఓ సంతకం అడుగుతున్నారని ఎన్ని చోట్లకు తిరగమంటారు అంటూ కొందరు రైతులు వ్యవసాయ అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా విత్తనాలు సరిపడా ఉన్నాయని అగ్రికల్చర్ ఆఫీసర్లు చెబుతున్నప్పటికీ తండోప తండాలుగా రైతులు తరలివస్తున్నారు.

## బ్రాహ్మణ సంఘ అధ్యక్షులుగా పాలెపు రామకృష్ణ శర్మ

**సూర్య- కోరుట్ల**



కోరుట్ల పట్టణ బ్రాహ్మణ సంఘ అధ్యక్షులుగా రెండు సంవత్సరాల కాలానికి పాలెపు రామకృష్ణ శర్మ ఎన్నికైనట్లు ఎన్నికల పరిశీలకులు బ్రహ్మన్న గారి శంకర్ శర్మ, నేరెళ్ల రామ కృష్ణ శాస్త్రి, తత్వాది రాజేంద్ర ప్రసాద్ శర్మ లు తెలిపారు. ఎన్నికైన రాము శర్మ మాట్లాడుతూ బ్రాహ్మణ సంఘ పటిష్టత కు పాటుపాడుతానని సభ్యుల సహకారం తో సంఘ అభివృద్ధి కోసం అహర్నిశలు అలుపు అనేది లేకుండా నా దగ్గర కు వచ్చిన సమస్యలను సానుకూలంగా స్పందించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.



## విత్తన దుకాణాలలో తనిఖీలు...

**సూర్య ఇబ్రహీంపట్నం**

ఇబ్రహీంపట్నం మండలంలోని గూదురు గ్రామంలో విత్తన దుకాణాలను బుధవారం వ్యవసాయ అధికారి, పోలీస్ అధికారులు సంయుక్తంగా తనిఖీ చేశారు. విత్తన దుకాణాదారుల లైసెన్స్ వివరాలు, విత్తనాల నాణ్యతను పరిశీలించారు. నాణ్యమైన విత్తనాలను మాత్రమే విక్రయించాలని సూచించారు. విత్తనాలను కొనుగోలు చేసిన రైతులకు తప్పకుండా రసీదు ఇవ్వాలని తెలిపారు. కల్తీ విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎస్సై అనిల్ సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవంగా బీరప్ప స్వామి నాగవెల్లి,అగ్ని గుండాలు

- కళాత్మకంగా నాగవెల్లి పట్నం వేసిన ఒగ్గు కళాకారులు
- మహంకాళి,బీరప్ప,కామరాతి,భోగన్న వేషధారణతో
- బీర్ల కళాకారుల ఒగ్గు కథ

**సూర్య జూలపల్లి**

మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన శ్రీ మహంకాళి బీరప్ప ఆలయ వార్షిక పట్నాల్లో భాగంగా గత ఐదు రోజులుగా బీరప్ప ఆలయంలో బీరప్ప-కామరాతి దేవి కల్యాణ మహోత్సవాల సందర్భంగా బుధవారం నాగవెల్లి పట్నం కురుమ కుల బాంధవులతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. అత్యంత వైభవంగా సాగుతున్న పట్నాల మహోత్సవాలను తిలకించడానికి వివిధ గ్రామాల నుండి ప్రజలు ఆలయానికి వచ్చి దేవి దేవతలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.పట్నాల మహోత్సవంలో భాగంగా ఉదయం ఒగ్గు కళాకారులు అత్యంత సుందరంగా కళాత్మకత ఉట్టిపడేలా ఆలయ మండపంలో నాగవెల్లి పట్నం వేశారు. ఆలయానికి వచ్చిన భక్తులు నాగవెల్లి పట్నం వేసిన ఒగ్గు కళాకారులు



బొప్పనపల్లి చంద్రయ్య, రాజ మల్లయ్య, పోచమల్లు,లింగయ్య,రవి,రమేష్ కళా నైపుణ్యాన్ని, కళాత్మకతను కొనియాడారు. ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన అగ్నిగుండాలలో నడిచిన బీర్ల పూజారులు,శివసత్తులు పూనకాలతో ఆలయంలో వేసిన పట్నంపై నడువగా అనంతరం బీర్ల కళాకారులు శ్రీ బీరప్ప స్వామి,కామరాతి దేవి,మహంకాళీ,బోగన్న వేశాలతో బీర్ల కళాకారులు నిర్వహించిన నాగవెల్లి భక్తిశ్రద్ధలతో వైభవోపేతంగా జరిగింది. అక్క మహంకాళీ వేషం,బీరప్ప వేషం,కామరాతి వేషం, బోగన్న వేషధారణతో చెప్పిన బీరప్ప కథ మహిళలను విశేషంగా ఆకట్టుకుంది. కామరాతికి పనులు చేయడం రాదని బీరప్ప స్వామి ఏడ్చినపుడు ప్రేక్షకులు కంట తడి పెట్టారు.మహంకాళీ అమ్మ వారు కామరాతికి పనులు నేర్పించారు.కురుమలు ఇంటి నుంచి తెచ్చిన పెరుగును మహంకాళీ తల్లి కామరాతికి సల్ల చేయుట నేర్పించారు.తయారైన సల్ల (మజ్జిగ) కురుమలందరికి పంపిణీ చేయగా కురుమలందరు అమ్మవారికి ఒడి బియ్యం పోయా గా పూజారులు ఆశీర్వదించారు. పరిసర ప్రాంతా ల నుంచి మహిళలు ఉత్సాహంగా పాల్గొని ఒగ్గు కథను ఆలకించారు. కుల సం ఘం ఆచార అధ్యక్షులు చిగుళ్ల భీరయ్య, అమర గొండ ఐలయ్య,మేకల మహేష్,కుల సంఘం అధ్యక్షులు ఎలుకపెల్లి లచ్చయ్య,ఉపాధ్యక్షులు బొప్పనపల్లి రవి,బండారి రమేష్,బొప్పనపల్లి మల్లేశం,గుంటి ఆశోక్,గుంటి రాజమల్లు,ఎల్కపెల్లి ఓదెలు,ఇరు మల్ల పెద్దపురం,నిట్టు కనుక శేఖర్,ె ఎద్ది ఐలయ్య, పొట్టాల మల్లేశం,కోరె రాములు,బండారి శంకర్, గుంటి శంకర్,ఎల్కపెల్లి ఐలయ్య, చిగుళ్ల శ్రీనివాస్,ఎలుకపెల్లి కొమురయ్య, నిట్టు లక్ష్మణ్,క ోరే శ్రీనివాస్,ఎలుకపల్లి కొమురయ్య,చిగుళ్ల శ్రీనివాస్,గుంటి అనిల్,బోగొండ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత భూసార పరీక్ష మేళ

**సూర్య ఇల్లందకుంట**



ఇల్లందకుంట మండలంలోని రాచపల్లి గ్రామంలో డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ - ఇండియా (బీసీఐ ) ఉత్తమ పత్తి యాజమాన్య పథకం నవక్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వర్యంలో ఉచిత భూసార పరీక్షా మేళా కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిసిఐ క్షేత్ర సిబ్బంది రావుల రాకేష్, మాట్లాడుతూ మానవులకు రక్త పరీక్ష ఏ విధంగానో అదే విధంగా నేల తల్లికి మట్టి పరీక్ష అంత అవసరం కాబట్టి రైతులు భూసార పరీక్షలు నిర్వహించుకొని నేల అరోగ్య స్థితి ఎలా ఉందో తెలుసుకోవాలన్నారు. ఇందులో భాగంగా నేలలో ఉన్న నత్రజని, ఫాస్ఫరస్, పొటాషియం వంటి స్థూల పోషకాల సామర్థ్యం తెలుసుకొని వాటి ఫలితాల ఆధారంగా సూచించిన మోతాదులో సూచించిన పద్ధతులు పాటిస్తూ ఎరువులు వాడుకోవాలని, చెరువు మట్టి పశువుల పెంట వేసుకోవాలని తెలియజేశారు. వచ్చిన ఫలితాలలో ముఖ్యంగా భాస్వరం అనేది నేలలో మధ్యస్థ స్థాయి కంటే ఎక్కువగా ఉంది కాబట్టి దీని వల్ల రానున్న రోజుల్లో పోషకాల లోపాలు వచ్చే అవకాశం ఉంటుంది కాబట్టి రైతులు భాస్వరం కు సంబంధించిన ఎరువులు అయిన కాంప్లెక్స్ ఎరువులను తగ్గించి వాడుకోవాలని తెలియజేశారు. అదే విధంగా నేలలో నిక్షిప్తమై ఉన్న భాస్వరం నిల్వలను మొక్కకు అందుబాటులోకి తీసుకరావడానికి భాస్వరం ను కరిగించే బాక్టీరియ ( పి ఎస్ బి ) వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీసీఐ క్షేత్ర సహాయకులు కంచం అనిల్, మోహన్, రాజేందర్, రైతులు పాల్గొని భూసార పరీక్షలు చేయించుకొని వెంటనే ఫలితాలు పొందారని తెలియజేశారు.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

**-ఆర్జీ-3 జీ.ఎం నరేంద్ర సుధాకర రావు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకర రావు సూచిం చారు. అందుకు తగిన ఏర్పాట్లను చేయాలని అన్నారు. సెంటినరీ కాలనీ జీ.ఎం కార్యాలయంలో బుధవారం వివిధ గనుల, విభాగాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జూన్-2 న అన్ని గనులు, విభాగాల్లో ఉదయం జాతీయ పతాకాన్ని ఎగరవేయాలని, గనులను,కార్యాలయాలను మామిడి తోరణాలతో, కొబ్బరి, అరటి ఆకులతో,రంగు రంగుల కాగితాలతో అలంకరించాలని సూచించారు. రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణము ముందు గల అమరవీరుల స్థూపానికి, తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పుష్పాలతో నివాళులు అర్పించనున్నట్లు తెలిపారు. అనంతరం తెలంగాణ రన్ జి.ఎం కార్యాలయం వరకు జరుగుతుందని తెలిపారు. స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని, రుచికరమైన తెలంగాణ రుచులను తెలిపే తినుబండారాల స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. తెలంగాణ సంస్కృతి ని తెలిపేల సాంస్కృతిక కార్యక్రమాలు ఉండాలని సూచించారు. ఈ సమావేశం లో ఎస్ వో టూ జీఎంలు గుంజపడుగు.రఘుపతి,బండి.సత్య నారాయణ, ఏరియా ఇంజనీర్ పాలపర్తి. ఎలీషా, ప్రాజెక్ట్ అధికారి నాలజలా..రాధా కృష్ణ, ఫైనాన్స్ ఏజీఎం పోకూరి.శ్రీనివాసులు , సివిల్ డీజీఎం పీవీఎన్ పద్మరాజు, డీజీఎం ఐ.ఈ.డి కాలేపు. చంద్ర శేఖర్, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, ఏరియా సర్వే అధికారి పీ. జనార్దన రెడ్డి, ఏరియా సెక్యూరిటీ అధికారి ఇనుగాల. లక్ష్మీనారాయణ లతో పాటు వివిధ గనుల,విభాగాల అధిపతులు, అధికారులు పాల్గొన్నారు.

## లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించాలని వినతి పత్రం

**సూర్య మంథని**



మంథని మున్సిపల్ పరిధిలోని లైబ్రరీ ఏరియా గౌడ వీధి లో గత కొద్ది రోజుల నుండి కరెంట్ లో వోల్టేజ్ కారణంగా కరెంటు ఉపకరణాలు సరిగా పనిచేయడం లేదని, కనీసం ఫ్యాను కూడా అతి కష్టం మీద తిరుగుతుందని, లో వొల్టేజ్ కారణంగా కూలర్లు పనిచేయక కుటుంబంలో చిన్న పెద్ద తేడా లేకుండా అర్ధరాత్రి నిద్ర లేకుండా బయట కూర్చునే పరిస్థితి తలెత్తిందని వీధిలోని గౌడ సోదరులు వాపోతున్నారు. గౌడ్స్ వాడలో ఆరు నెలల కిందట సపరేటు ట్రాన్స్ఫార్మర్ మంజూరు ఆయి గద్దె కట్టిన కానీ విద్యుత్ అధికారుల అశ్రద్ధ వలన ముందస్తుగా వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఎలాంటి చర్యలు చేపట్టలేదు. మంజూరైన కొత్త ట్రాన్స్ఫార్మర్ వెంటనే ఆమర్చాలని సబ్ ఇంజనీర్ గారికి బాదితులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాచిడి శంకర్ గౌడ్, మేడ గోని శ్రీనివాస్ గౌడ్, భీముని రాములు గౌడ్, కెక్కెర్ల రవి గౌడ్ తో పాటు పలువురు ఉన్నారు.

## యంత్రాలను పూర్తి స్థాయిలో వినియోగించి లక్ష్యాలను సాధించాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



యంత్రాలను పూర్తి స్థాయిలో వినియోగించి, నిర్దేశించిన లక్ష్యాలను భద్రత తో సాధించాలని డైరెక్టర్ (ఎలక్ట్రికల్ %డ% మెకానికల్) డి.సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం ఆయన ఏ.ఎల్.పి. గని ని సందర్శించి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి లాంగ్ వాల్, 3 సీమ్ మరియు 4 సీమ్ పనుల పురోగతి పై చర్చించారు. అనంతరం 3వ సీమ్ లో నడిచే పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యంత్రాలను పూర్తి స్థాయిలో వినియోగించి,నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించుట కొరకు తగిన చర్యలను, ప్రణాళికలను రూపొందించుకోవాలని, భద్రతతో కూడిన ఉత్పత్తి లక్ష్యాలు సాధించాలని సంబంధిత అధికారులకు పలు సలహాలు,సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి కొలిపాక నాగేశ్వర రావు, ఏరియా ఇంజినీర్ బి.సీతారామం, ప్రాజెక్ట్ ఇంజినీర్ టి.రఘురాం, పర్చేజ్ డి జి ఎం పి.డి.సుధాకర్, ఎస్ వో ఎం కె.జనార్దన్ లతోపాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సెమ్స్ ఒలంపియాడ్ లో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన కృష్ణవేణీ విద్యార్థులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



భారత రత్న, మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం గారి ఆశయ సాధన మేరకు విద్యార్థులలో ఉన్న టాలెంట్‌ను గుర్తించి వారికి ప్రోత్సాహకాలు అందించడమే లక్ష్యంగా గత నాలుగు సంవత్సరాల నుండి జాతీయ స్థాయిలో హైదరాబాద్ కు చెందిన లిసెమ్స్ ఒలింపియాడ్‌లి సంస్థ ఒలింపియాడ్ పరీక్షలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించడం జరుగుతుంది.. అదే విధంగా గత విద్యా సంవత్సరం(2023-24) జనవరిలో జరిగిన సెమ్స్ ఒలింపియాడ్ పరీక్షల లో రామగిరి మండలం కలవచర్ల లో గల కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి ర్యాంక్ లు సాధించడం అభినందనీయం అని పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి అన్నారు. ఈ ఫలితాలలో స్టేట్ మొదటి ర్యాంకు సాధించిన పులి.రేవర్షిణి, రెండవ ర్యాంకు సాధించిన కొలిపాక.కృష్ణ మనోహర్, మూడో ర్యాంకు సాధించిన ఆకుల.రితిక, ఎనిమిదవ ర్యాంకు సాధించిన మిట్ట సాయి వర్షిత లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బర్ల. శ్రీనివాస్, డైరెక్టర్లు శ్రీధర్ బాబు, అనిల్ కుమార్ రెడ్డి, రంజిత్ రెడ్డి మరియు ఉపాధ్యాయులు అభినందించారు.

## జిల్లా మున్నూరు కాపు సంయుక్త కార్యదర్శి.. చిందం రమేష్ నియామకం..

**సూర్య బోయినపల్లి**



మున్నూరు కాపు రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ సంయుక్త కార్యదర్శిగా చిందం రమేష్ నియామకము .. తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య, జిల్లా అధ్యక్షులు బొప్ప దేవన్న చేతుల మీదుగా తడగొండ మాజీ సర్పంచ్ చిన్నం రమేష్ కు నియామక పత్రం అందజేశారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ సంగం బలోపేతానికి నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పోశెట్టి శంకరయ్య, బోయిన్పల్లి మండల ప్రధాన కార్యదర్శి అమ్మిరిచెట్టి భూమి రెడ్డి, నియామకానికి సహకరించిన జిల్లా ,మండల , తడగొండ మున్నూరు కాపు అధ్యక్షులకు, కార్యదర్శుకు, నాయకులకు, సభ్యులకు ,కుల బాంధవులకు అందరికీ పేరుపేరునా ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపిన చిందం రమేష్.

## శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి

**సూర్య శంకరపట్నం**



మండల పరిధిలోని కన్నాపూర్ గ్రామంలో శ్రీ వాలిసుగ్రీవ ఆంజనేయ సీతారామ స్వామి క ళ్యా ణో త్స వా ని కి మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయ ణ హాజరయ్యారు, గ్రామ ప్రజలు, ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి చాలువలతో సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,భక్తుల కోరికలు తీర్చే కొంగు బంగారమైన శ్రీ సీతారామచంద్రస్వామి కన్నాపూర్ గ్రామంలో కొలువై ఉండడం గ్రామస్తుల పుణ్యఫలం అని ఆయన అభివర్ణించారు.స్వామి ఆశీస్సులు గ్రామ ప్రజలకు ప్రతి ఒక్కరికి ఉండాలని ఆయన ఆకాంక్షించారు.అనంతరం : ముత్తారం గ్రామంలో సీతారామస్వామిని దర్శించుకుని, ఎల్లమ్మ జాతరలో,మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొప్పగాని బసవయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి,మహిళా అధ్యక్షురాలు చింతి రెడ్డి పద్మా రెడ్డి,కన్నాపూర్ మాజీ సర్పంచ్ లు తాటికొండ సదానందం,కాల్వ పాపి రెడ్డి, కాటం వెంకటరమణారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ అడితం కుమార్,దేవునూరి కిష్టయ్య,గండికోట రవి,దేవునూరి వెంకటేష్,అడితం కుమార్, రెడ్డి పవన్ కుమార్, దేవునూరి అఖిల్, నేరెళ్ల సంతోష్,గ్రామ ప్రజలు, మహిళా మణులు, ఆంజనేయ స్వామి భక్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


సూర్య
www.suryaa.com
రాజన్నసిరిసిల్ల
గురువారం 30 మే 2024


# ముగిసిన అర్బన్ బ్యాంకు ఎన్నికల నామినేషన్ల పర్వం

– చివరి రోజు భారీగా నామినేషన్లు

**సూర్య రాజన్న సిరిసిల్ల**



సిరిసిల్ల సహకార అర్బన్ బ్యాంకు పాలకవర్గ ఎన్నికల్లో భాగంగా నామినేషన్ల ప్రక్రియ బుధవారం ముగిసింది. మూడు రోజుల పాటు కొనసాగిన నామినేషన్ల పర్వంలో చివరి రోజు భారీగా నామినేషన్లు దాఖలు అయ్యాయి. 12 డివిజన్లకు గాను చివరి రోజు 62 నామినేషన్లు దాఖలు అయ్యాయి. గురువారం నామినేషన్ల స్క్రూటీని, శుక్రవారం ఉపసంహరణ జరగనుంది. ఈ నెల 31న నామినేషన్ల ఉపసంహరణ అనంతరం ఎంత మంది బరిలో ఉండేది తేలనుంది.మొత్తానికి అంచనాలకు మించి అర్బన్ బ్యాంకు పాలకవర్గ ఎన్నికల్లో నామినేషన్లు దాఖలు అయ్యాయి. గత పాలకవర్గ ఎన్నికలే స్థానిక సంస్థల ఎన్నికలను మించి జరగగా, ఈసారి ఆ జోరు మరింత పెరగనుంది. త్వరలో మున్సిపల్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో సత్తా చూపడం కోసం అన్ని పార్టీలు సిద్ధమవుతున్నాయి. ఈ నేపథ్యంలో తాము బలపరిచిన అభ్యర్థుల గెలుపు కోసం పార్టీల నాయకులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. వీలైన చోట ఏకగ్రీవం చేసేందుకు పావులు కదుపుతున్నారు.

## నేటి హనుమాన్ శోభాయాత్రను విజయవంతం చేయాలి

– హిందూ ఉత్సవ సమితి –వేములవాడ శాఖ

**సూర్య, వేములవాడ టౌన్**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణంలో నేడు హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించే హనుమాన్ శోభాయాత్ర ను విజయవంతం చేయాలని కోరారు.ఈ సందర్భంగా హిందూ ఉత్సవ సమితి సభ్యులు మాట్లాడుతూ జూన్ 1వ తేదీన జరగబోయే పెద్ద హనుమాన్ జయంతిని పురస్కరించుకొని హిందూ ఉత్సవ సమితి వేములవాడ వారి ఆధ్వర్యంలో నేడు గురువారం హనుమాన్ శోభాయాత్ర నిర్వహిస్తున్నట్లు, శోభాయాత్ర ను వేములవాడ పట్టణంలోని భీమేశ్వరాలయం నుండి ప్రారంభించి, పట్టణ పురవీధుల గుండా ఈ శోభాయాత్ర కొనసాగుతుందని, ఈ కార్యక్రమానికి పట్టణ ప్రజలు, హనుమాన్ దీక్షాపరులు,భక్తులు అందరూ అధికసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.

## విత్తనాల కొనుగోలులో జాగ్రత్త వహించాలి

**సూర్య, గంభీరావుపేట**



విత్తనాల కొనుగోలు విషయంలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని క్లస్టర్ ఏఈఓ లు సూచించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం సముద్రలింగపూర్, పొన్నలపల్లి, నాగంపేట జగదంబ తండ, కొత్తపల్లి, మల్లారెడ్డిపేట గ్రామాలలో రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఈఓలు మాట్లాడుతూ వానాకాలం సీజన్లో వేసే పంటలకు సంబంధించి రైతులు లూజుగా ఉన్న సంచిలోని విత్తనాలను కొనుగోలు చేయరాదని, విత్తనాలు కోనుగోలు చేసిన దుకాణం నుంచి రశీదును తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. విత్తన ప్యాకెట్,బిల్లును పంట కాలం పూర్తయ్యే వరకు భద్రపరచాలని సూచించారు. వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన అధీకృత డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని, తీసుకున్న బిల్ మీద విత్తన కంపెనీ పేరు, విత్తన రకం, బ్యాచ్ నెంబర్, లాట్ నెంబర్ ఉండేలా చూసుకోవాలన్నారు. విత్తన ప్యాకెట్ మీద తయారైన తేదీ, కాలం ముగిసిన తేదీ చూసుకోవాలని, గ్రామంలో తక్కువ ధరకు, ఎక్కువ ధరకు అమ్మే వారి వివరాలు తమకు తెలపాలని సూచించారు. పక్క జిల్లా నుంచి, పక్క రాష్ట్రాల నుంచి తీసుకొచ్చి ఎవరైనా నకిలీ విత్తనాలు, లూస్ విత్తనాలు కొని మోసపోవద్దన్నారు.అలాగే నర్మాల, కొత్తపల్లి, గంభీరావుపేట లోని విత్తన డీలర్ షాపులను సందర్శించి , విత్తన అమ్మకాల రిజిస్టర్ ని పరిశీలించడం జరిగింది.అక్కడ ఉన్న రైతులతో మాట్లాడుతూ విత్తనాలు కొనుగోలు చేసిన తరువాత ఖచ్చితంగా రశీదు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఏఈ ఓలు రాకేష్ సాయి తేజ అనూష గౌతమి అజయ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ముంబైలో గంజాయి నిందితుడు అరెస్ట్

**సూర్య, చందుర్తి**



చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలో పట్టుబడి పోలీస్ స్టేషన్ నుండి తప్పించుకున్న గంజాయి నిందితుడు రత్న విలాస్ ను ముంబైలో చండీవాలి ప్రాంతంలో అరెస్టు చేసినట్లు చందుర్తి ఎస్ఐ సిహెచ్ శ్రీకాంత్ తెలిపారు గంగాధర మండలం ఘర్షకుర్తి గ్రామానికి చెందిన రత్న విలాస్ గంజాయిని విక్రయిస్తూ పట్టుబడి స్టేషన్ నుండిపారరై ముంబైకి వెళ్లాడని నిందితుడిని అరెస్టు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

– ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే : ఆది శ్రీనివాస్

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ పట్టణ పరిధిలోని కోనాయిపల్లి గ్రామంలో లక్కమారి మున్నూరు కాపు వారి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన పోచమ్మ బోనాల మహోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పోచమ్మతల్లి అమ్మవారి ఆశీస్సులతో సకాలంలో వర్షాలు పడి రైతులు,ప్రజలు పాడిపంటలతో సుఖసంతోషాలతో,సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.

## అధికృత డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోళ్లు చేయాలి

- వ్యవసాయ విస్తరణ అధికారి గోపిచంద్..

**సూర్య, బోయిన్పల్లి/గంగాధర**

గంగాధర మండలం రంగరావుపల్లి గ్రామంలో విత్తనాల కొనుగోలులో రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి రైతులకు అవగాహన కల్పించిన వ్యవసాయ విస్తరణ అధికారి వి గోపిచంద్. రైతులు వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన అధికృత డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోళ్లు చేయాలని, రైతులు విత్తనాలు కొనుగోలు చేసిన దుకాణం నుండి రసీదును తప్పనిసరిగా తీసుకోవాలని, విత్తన ప్యాకెట్ బిల్లును పంట కాలం పూర్తయ్యే వరకు భద్రంగా దాచుకోవాలని, లూస్ గా ఉన్న సంచులలో ఉన్న విత్తనాలను కొనుగోలు చేయరాదని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.



## రైతులకు సరిపడా విత్తనాలు, ఎరువులు అందుబాటు లో ఉంచాలి

– సిపిఎం పార్టీ డిమాండ్

**సూర్య, బోయినపల్లి**

వానాకాలం సమీపిస్తున్న వేళ రైతాంగానికి సరిపడా ఎరువులు, కల్తీ లేని పత్తి విత్తనాలు, జిలుగు, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వ వ్యవసాయ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేసి రైతులకు అందుబాటులో ఉంచాలి. అలాగే లైసెన్సు లేకుండా గ్రామాల్లో చలామణి అవుతున్న వ్యాపారస్తులపై నిగా పెట్టాలని ఎప్పటికప్పుడు రైతులకు తోడ్పాటు అందించే విధంగా తక్షణమే ప్రభుత్వ పాలన యంత్రాంగం దృష్టి కేంద్రీకరించాలని ప్రతి ఫర్టిలైజర్ షాపుల మీద నిగా ఉంచాలని అధిక ధరలకు విక్రయిస్తున్న షాపులను రద్దు చేయాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో జిల్లా సిపిఎం పార్టీ కమిటీ సభ్యుడు గురజాల శ్రీధర్, రైతు సంఘం అధ్యక్షులు రామంచ అశోక్,రైతులు పొత్తూరి నర్సయ్య, దాసరి జగన్, లచ్చయ్య, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న సేవలో మున్సిపల్ కౌన్సిల్ ఫోరం జిల్లా చైర్మన్

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామివారిని బుధవారం మున్సిపల్ కౌన్సిల్ ఫోరం కరీంనగర్ జిల్లా చైర్మన్, చొప్పదండి 6 వ వార్డు కౌన్సిలర్ వద్లూరి గంగరాజు స్వామి వారికి అత్యంత ప్రీతి పాత్రమైన కోడె మొక్కులు చెల్లించుకొని, దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## విత్తనా కొనుగోలుపై రైతు అవగాహన సదస్సు

**సూర్య, చందుర్తి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యవసాయ శాఖ ఆదేశానుసారం చందుర్తి మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ అధికారులు బుధవారం రోజున మండలంలోని రామన్నపేట తిమ్మాపూర్ కొత్తపేట రామారావు పల్లె గ్రామాలలో విత్తనాల కొనుగోలు పై రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించారు ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి దుర్గరాజు మాట్లాడుతూ వానకాల పంట ప్రారంభ నేపథ్యంలో రైతులు విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు పలు జాగ్రత్తలు తీసుకోవాలని వాటిలో భాగంగా అధికృత డీలర్ల వద్ద విత్తనాలు కొనుగోలు చేయాలని కొనుగోలు చేసిన విత్తనాలకు రసీదు పొందాలని రసీదు పంటకాలం పూర్తి అయ్యేంతవరకు భద్రపరుచుకోవాలని రసీదుపై లాట్ నెంబర్ చూసుకోవాలని లూజు విత్తనాలను కొనుగోలు చేయరాదని ఈ సందర్భంగా రైతులకు సూచించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణనాధికారులు ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు

## అన్నార్థుల సేవలో... 1128 రోజులుగా అన్నదాన సేవా కార్యక్రమాలు

– మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్

**సూర్య,వేములవాడ టౌన్**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణానికి చెందిన మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో గత 1128 రోజులుగా అన్నదాన సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా బుధవారం లక్ష్మీగణపతి కాంప్లెక్స్ ముందు,రాజన్న ఆలయం పార్కింగ్ స్థలంలో, భీమేశ్వర ఆలయం వద్ద 150 మంది పేదలకు, అన్నార్థులకు అన్నదాన సేవా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు.బుధవారం నిర్వహించిన అన్నదాన సేవా కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, తాళ్లపల్లి ప్రశాంత్,చల్లా సత్తయ్య, పొలాస రాజేందర్, పసుల శ్రీనివాస్, గుమ్మడి కుమార్, గొండ ప్రసాద్, రాజేష్, పిట్టల రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్రంలోనే తొలి కేజీ పీజీ క్యాంపస్ లో...

# బీసీ హాస్టల్ ప్రారంభమయ్యేనా....!

- కేజీ టు పీజీ పై ఆసక్తి... - హాస్టల్ వసతి లేక విద్యార్థుల వెనుకడుగు...
- ప్రవేశాల కొరకు పోరుగు జిల్లాల విద్యార్థులు...
- ఇంటిగ్రేటెడ్ హాస్టల్ వసతి కల్పించాలని కోరుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు...

**సూర్య గంభీరావుపేట 02**

గంభీరావుపేట మండల కేంద్రంలో గత ప్రభుత్వం ఆధునీక హంగులతో రాష్ట్రంలోనే తొలి కేజీ టు పీజీ క్యాంపస్ నిర్మించింది. పలకతో వచ్చి పట్టాతో వెళ్లే విధంగా క్యాంపస్ ను మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ ఏర్పాటు చేశారు బీసీ హాస్టల్ వసతి లేక విద్యార్థులు అవస్థలు పడ్డారు. కొందరు అడ్మిషన్లు తీసుకున్న తర్వాత హాస్టల్ వసతి లేకపోవడంతో నిరాశతో వెనుతిరిగారు. గతంలో మండల కేంద్రంలో బీసీ హాస్టల్ ఉండేది. విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉండడంతో ముస్తాబాద్ కు తరలించారు.కేజీ టు పీజీ క్యాంపస్ ప్రారంభించడంతో హాస్టల్ వసతి లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. గతంలో ఉన్న బీసీ హాస్టల్ భవనం ఖాళీగానే ఉంది. గతంలో బీసీ హాస్టల్ మంజూరి చేయాలని కేటీఆర్ కు నాయకులు విద్యార్థుల తల్లిదండ్రులు కోరడంతో హాస్టల్ వసతి కల్పిస్తామని హామీ ఇచ్చారు. కేజీ టు పీజీ క్యాంపస్ లో విద్యార్థులు సుదూర ప్రాంతాల నుండి మాచారెడ్డి ఎల్లారెడ్డిపేట బిబిపేట దోమకొండ మండల గ్రామాలకు చెందిన విద్యార్థులు కేజీ టు పీజీలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారు. హాస్టల్ వసతి కల్పిస్తే గంభీరావుపేట మండల కేంద్రంతో పాటు పక్క జిల్లాల నుండి విద్యార్థులు అడ్మిషన్ల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు నాయకులు ఉన్నతాధికారులు ప్రత్యేక చొరవ చూపించి కేజీ టు పీజీ క్యాంపస్ లో బీసీ హాస్టల్ (ఇంటిగ్రేటెడ్ హాస్టల్) వసతి కల్పించాలని కోరుతున్నారు.



**హాస్టల్ వసతి కల్పించాలి...**

గంభీరావుపేట మండల కేంద్రంలో నిర్మించిన కేజీ టు పీజీ క్యాంపస్ లో బీసీ హాస్టల్ వసతి కల్పించాలి. సుదూర ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులు హాస్టల్ లేక ఇబ్బందులు పడు తున్నారు. ప్రభుత్వం ఉన్నత లక్ష్యాలను చేరా లంటే హాస్టల్ వసతి కల్పిస్తే అడ్మిషన్ల సంఖ్య పెరుగుతుంది బీసీ హాస్టల్ ను ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలి.



- గుండెల్లి కళ్యాణ్ కుమార్,
ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు.

# పాఠశాలల్లో జూన్ 4లోగా పనులన్నీ పూర్తి కావాలి

- జాప్యం చేస్తే కఠిన చర్యలు తప్పవు - ఎప్పటికప్పుడు ఎంబీలు రికార్డు చేయాలి..

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన పనులన్నీ జూన్ 4వ తేదీ లోగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. ఇందుకోసం రాత్రింబవళ్లు కష్టపడి పనులు చేయించాలని సూచించారు. బుధవారం సాయంత్రం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పాఠశాలల్లో చేపట్టిన పనుల పురోగతిపై స్పెషల్ ఆఫీసర్లు, ఇంజనీరింగ్ అధికారులతో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి సమీక్ష నిర్వహించారు. మండలాల వారీగా పనుల పురోగతిని అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ పాఠశాలల్లో మౌలిక వసతులకు సంబం ధించిన పనులన్నీ సత్వరమే పూర్తి కావాలని సూచించారు. పనుల్లో జాప్యం జరిగితే ఇంజనీరింగ్ అధికారులపై చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. వేగవంతంగా పనులకు సంబంధించిన ఎంబీ రికార్డులను పూర్తి చేసి డీఈఓ ఆఫీస్ లో అందజేయాలని సూచించారు. స్వశక్తి మహిళల భాగస్వామ్యంతో పనులను చేపట్టాలని, వారు ముందుకు రానిచోట వేరే వారితో పనులు పూర్తి చేయించా లని పేర్కొ న్నారు. పనులు చేయించిన వారికి మూడు శాతం అడ్మిన్ ఛార్జీలు చెల్లించాలని, చేయించాని వారికి చార్జీలు చెల్లించవద్దని అధికారులను ఆదేశించారు. జిల్లాలో 345 పాఠశాలల్లో పనులు సాగుతున్నాయని వివరించారు. జూన్ 4లోగా పాఠశాలల్లో మౌలిక వసతులకు సంబంధి ంచిన పనులన్నీ పూర్తి చేయాల్సిందేనని స్పష్టం చేశారు. ప్రతి రోజు పనులపై సమీక్ష జరుపుతానని, ఎంబీ రికార్డుల సంబంధించిన సమాచారాన్ని తీసుకు ంటానని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ పనులపై ఎవరు కూడా నిర్లక్ష్యంగా ఉండవ ద్దని, రాత్రింబవళ్లు పనులు చేయించాలని సూచించారు. పాఠశాలలన్నీ కలరింగ్ తో సహా సిద్ధం చేసి ఉంచాలని పేర్కొన్నారు. అదేవిధంగా అంగన్వాడీ కేంద్రాల్లో సైతం మౌలిక వసతులు కల్పనకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. విద్యుత్తు, తాగునీటి సరఫరా ఇతర వసతులు కల్పించాలని పేర్కొన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ స్పెషల్ ఆఫీసర్లు పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని సూచించారు. ఇంజనీరింగ్ అధికా రులు బాధ్యతాయుతంగా పని చేయాలని పేర్కొన్నారు. పనులన్నీ వేగవంతం చేసి సత్వం మే పూర్తి చేయించాలని తెలిపారు. ఏమైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకు రావాలని సూచించారు. ఈ సమా వేశంలో డీఆర్డీఓ శ్రీధర్, డీఈఓ జనార్దన్ రావు, జడ్పీ సీఈవో శ్రీనివాస్, పీఆర్ ఈఈ శ్రీనివాస్ రావు, పబ్లిక్ హెల్త్ ఈఈ సంపత్ రావు, పాల్గొన్నారు.

# తిమ్మాపూర్ మండలం సర్వసభ్య సమావేశం వాయిదా

**సూర్య తిమ్మాపూర్**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంను మండల పరిషత్ అధ్యక్షురాలు కేతిరెడ్డి వనిత దేవేందర్ రెడ్డి వాయిదా వేశారు. బుధవారం ఎంపీపీ అధ్యక్షతన జరగవలసిన మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం కు కనీస సభ్యులు, ప్రజా ప్రతినిధులు హాజరుకా నందున వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయ్ కుమార్, ఎంపీఓ కిరణ్ కుమార్ లతో పాటు ఆయా శాఖల సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# మోడీ ఆలోచన పెట్టుబడి వర్గాలకు కొమ్ముకాసెలా ఉంది

- హిందువుల మెప్పు పొందేందుకు ముస్లిం రిజర్వేషన్ రద్దు చేస్తా అంటున్నారు.
- ఎమ్మెల్సీ, నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి

**సూర్య జగిత్యాల**

మోడీ ఆలోచన పెట్టుబడి వర్గాలకు కొమ్ముకాసెలా ఉందని, హిందువుల మెప్పు పొందేందుకు ముస్లిం రిజర్వేషన్ రద్దు చేస్తా అంటున్నారని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి విమర్శించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నరేంద్ర మోడీ ప్రధాని హెూదాలో సమాజాన్ని తప్పుదోవ పట్టించేలా, మత విద్వేషాలు రెచ్చ గొట్టే లా మాట్లాడు తున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలపై మొసలి కన్నీరు కారుస్తూ అన్యాయం చేస్తోంది బిజెపి అన్నారు. సామాజికంగా వెనకబడిన వారికి రాజ్యాంగం కల్పించిన హక్కులను మోడీ కాలరాస్తున్నరన్నారు. ఆర్థిక వెనకబాటుతనం ఆధారంగా 103 రాజ్యాంగ సవరణ ద్వారా ఈడబ్లూఎస్ లో సామాజికంగా వెనకబడిన ఎస్సీ, ఎస్టీ, ఒబీసీలను తొలగించారు. బలహీన వర్గాల హక్కులు కాలరాసే విధంగా ఆర్థికంగా వెనక బడిన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ లను ఈడబ్లూఎస్ రిజర్వేషన్ నుండి తొలగించారు.ముస్లిం లకు రిజర్వేషన్ కల్పిస్తుంది బిజెపి అన్నారు. బిజెపి ఆర్థిక వెనకబాటుతనం ఆధారంగా ఈడబ్ల్యు ఎస్ రిజర్వేషన్ కల్పిస్తోంది. ఆర్థికంగా వెనకబడిన కులం, మతం బేదభావం లేకుండా ఇప్పటికైనా ప్రధాని మోడీ ఈ డ బ్లూ ఎస్ లో అందరికీ అవకాశం కల్పించాలి అని జీవన్ రెడ్డీ డిమాండ్ చేశారు. ఇండియా కూటమి అధికారంలోకి రాగానే ఈ డ బ్లు ఎస్ రిజర్వేషన్ లో మార్పులు చేస్తుందన్నారు. 1986 లో అప్పటి ప్రధాన మంత్రి కోర్టు ఆదేశాలకు అనుగుణంగా అయోధ్య రామాలయం తలుపులు తెరిచారు. 1989 లో శిలా న్యాస్ చేశారు న్యాయ వ్యవస్థ తీర్పు కు అనుగుణంగా అయోధ్యలో రామ మందిరం నిర్మించబడింది. ఇది ఎవరికీ ఘనత కాదు.అని జీవన్ రెడ్డీ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి, నాయకులు గిరి నాగభూషణం, బండ శంకర్, గాజేంగి నందయ్య తదితరులు పాల్గొన్నారు.

## సాధారణ తనిఖీల్లో భాగంగా ఏసీబీ దాడులు

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలోని ఉమ్మడి కరీంనగర్ జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో బుధవారం ఇటీవల జరిగిన ఏసీబీ అధికారుల తనిఖీల పై వివరణ కోరగా డిటిసి పురుషోత్తం మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఏకకాలంలో దాదాపు 12 చోట్ల రవాణా శాఖ కార్యాల యాల్లో ఏసీబీ అధికా రులు తనిఖీలు చేపట్టడం జరిగిందని, దానిలో భాగంగా కరీంనగర్ రవాణా శాఖ కార్యాలయంలో కూడా తనిఖీలు చేప ట్టడం జరిగిందని డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ పురుషోత్తం అన్నారు.లైసెన్సులు జారీ, లైసెన్సులు రెన్యువల్, వాహనాల ఫిట్నెస్ తనిఖీల విషయంలో నిబంధనలు కఠినంగా అమలు చేస్తున్నామని, అన్ని చెల్లింపులు ఆన్లైన్ లోనే జరుగుతున్నదని, ఆర్జీలపై ఏజెంట్ల కోడ్ లు తప్పనిసరి చేసి, ఏజెంట్లుకు ఆఫీసులోకి అనుమతి నిరాకరించడం, కేవలం అప్లికేంటును మాత్రమే కార్యాలయం అనుమతించడం, నగదు చెల్లింపులు లేకపోవడంతో ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా, అవినీతి రహితంగా కార్యకలా పాలు నిర్వహించడం జరుగుతు ందన్నారు. కార్యాలయంలో నాణ్యమైన సేవలు అందించేందుకు పలు అభివృద్ధి పునరుద్ధరణ పనులు కూడా చేపట్టనున్నట్లు డిటిసి పురుషోత్తం తెలిపారు. కరీంనగర్ రవాణా శాఖ కార్యాలయం జరిగిన ఏసీబీ అధికారులు తనిఖీలు ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో భాగంగా ఏసీబీ అధికారులు రవాణా శాఖ కార్యాలయంలోకి ప్రవేశిం చగానే అన్ని డోర్లు వేసి అధికారులు ఉద్యోగులను తనిఖీలు చేశారు. అనంతరం కార్యాలయంలోని ఫైళ్లను, ఉద్యోగుల టేబుల్ లను అన్నింటిని విస్తృతంగా తనిఖీ చేశారు. కార్యాలయంలో దరఖాస్తూ దారులను వారి వద్ద ఉన్న ఫైళ్లను అధికారులు తీసుకొని దరఖాస్తు దారు లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తుదారులు సమర్పించిన ఫైళ్ళపై ఉన్న ఏజెంట్ కోడ్ లను ఏసీబీ అధికారులు పరిశీలిం చారు.తనిఖీల నివేదికను ఉన్నతాధికా రులకు పంపిస్తామని ఏసీబీ అధికారులు తెలిపారు.

# అవినీతి ఆరోపణలపై బహిరంగ చర్చకు వచ్చే దమ్ముందా సంజయ్

## - కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్‌ని నిలదీసిన జువ్వాడి

**సూర్య- కోరుట్ల**

అవినీతిపై బహిరంగ చర్చకు వచ్చే దమ్ముందా సంజయ్ నీకు అని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ ని సూటిగా నిలదీశారు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వడి కృష్ణారావు. ఫోన్ టాపింగ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న కల్వకుంట్ల కుటుంబానికి చెందిన కోరుట్ల శాసనసభ్యుడు కల్వకుంట్ల సంజయ్ నీ కుటుంబం చేసిన అవినీతిపై అక్రమార్జనపై మీ తండ్రి కొడుకులు చేసిన మోసాలపై బహిరంగ చర్చకు సిద్ధమేనా అని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ ని సూటిగా నిలదీశారు. ఎమ్మెల్యే టికెట్ కోసం తండ్రి కొడుకులు గొడవపడినువ్వు ఇంట్లో విధ్వంసం సృష్టించావని ప్రసార మాధ్యమాల్లో వచ్చిన విషయం ప్రజలు ఇంకా మర్చి పోలేదని అన్నారు. బుధవారం జువ్వాడి కృష్ణారావు విలేకరులతో మాట్లాడుతూ కల్వకుంట్ల కుటుంబం అంటేనే అవినీతికి బ్రాండ్ అంబాసిడర్లని కల్వకుంట్ల కవిత అవినీతి కేసులో జైల్లో ఊచలు లెక్కపెడుతున్నారని కల్వకుంట్ల చంద్రశేఖర రావు కుటుంబం రాష్ట్రాన్ని దోచుకుంటే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు కుటుంబం కోరుట్ల నియోజకవర్గాన్ని దోచుకుందని అన్నారు. వీరందరికి కూడా త్వరలోనే ఫోన్ టాపింగ్ కేసులో శిక్ష తప్పదని అన్నారు. కల్వకుంట సంజయ్ తమ కుటుంబం పైన ఆరోపణలు చేశారని ఉన్నత విద్యావంతుడైన జువ్వాడి నరసింగ రావు పై ఆరోపణలు చేయడం నీ అవివేకానికి నిదర్శనం కోరుట్ల నియోజకవర్గంలో కేవలం డాక్టర్ చదివిన వాళ్లే డాక్టర్లే ఓట్లు వేస్తేనీవు గెలవలేదని డాక్టర్లతో తో పాటు న్యాయవాదులు ,ఇంజనీర్లు వివిధ రంగాల్లో ఉన్నత విద్యను అభ్యసించిన ఎందరో ఉన్నారని అలాంటి ఉన్నత విద్య



వంతులను అవమానించేలా మాట్లాడడం మానుకొవాల నిఎమ్మెల్యే సంజయ్ నీ కృష్ణరావు హెచ్చరించారు. నీ తండ్రి మాజీ ఎమ్మెల్యే కల్వకుంట విద్యాసాగర్ రావు ఏం చదివాడని ఏం ఉద్యోగం చేసి ఇన్ని ఆస్తులు సంపాదిం చాడని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న సమయ లో కల్వకుంట్ల చంద్రశేఖర రావు సిద్దిపేట ఎమ్మెల్యేగా మాత్రమే ఉన్నాసమయం లో హైదరాబాదులోని ఎర్రమంజిల్ కాలనీ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఏ 1/1 నెంబరు గల ఎమ్మెల్యే క్వార్టర్ లో అప్పటి బుగ్గారం ఎమ్మెల్యేగా ఉన్న తమ తండ్రి జువ్వాడి రత్నాకర్ రావు తో కలిసి తామ ంతా ఉమ్మడి కుటుంబం గానివాసం ఉన్నామని అప్పుడు పై అంతస్తులో ఏ 1/4 నెంబరు గల క్వార్టర్లో కెసిఆర్ కుటుంబం నివాసం ఉన్న రని అన్నారు . ఆ సమయంలో కేసీఆర్ కు టెలిఫోన్ కనెక్షన్ కూడా లేదని తమ ఇంట్లోని టెలిఫోన్ ను ఉపయోగించుకునేవాడని ఈ విషయాలన్నీ విషయ పరిజ్ఞానం లేని ఈ సంజయ్ కి ఏం తెలుసు అని అన్నారు. 1995లో కెసిఆర్ చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో మంత్రి అయ్యారని అన్నారు .కానీ అవగాహన లేని సంజయ్ కెసిఆర్ 1989 లోనే మంత్రిగా ఉన్నారని అన్నారని ఆయనకు చరిత్ర మీద రాజకీయాల మీద ఏమాత్రం అవగాహన ఉండదని ఆ తండ్రీ కొడుకులకు కేవలం డబ్బు సంపాదన మీద ఎంత అవినీతికి పాల్పడిన సరే ఎంత మెరకు డబ్బు సంపాదించాము అనేదానిమీద మాత్రమే అవగాహన ఉంటుందని ప్రజా సమస్యలపై ఏమాత్రం అవగాహన లేదని అన్నారు కెసిఆర్ కు కారు కూడా లేని రోజుల్లో ఆయన మోటార్ సైకిల్ పై తిరిగిన రోజుల్లో తమ కుటుంబానికి 1986 లోనే ఏ ఐ యు 2626నెంబర్ గల పి ఎట్ కారు ఉందని అవగాహన లేని సంజయ్ జువ్వడి నరసింగ రావు ఆ రోజుల్లో మోటార్ సైకిల్ పై తిరిగాడని అనడం హాస్యాస్పదమని అన్నారు కోరుట్ల నియోజకవర్గంలో జువ్వాడి నరసింగ రావు 2014.2018.20 23 ఎన్నికల్లో పోటీ చేస్తే 5 ఎన్నికల్లో ఓడిపోయావు అని సంజయ్ మాట్లాడడం ఆయనకు నియోజకవర్గంపై ఏ మాత్రం అవగాహన లేదు అనడానికి నిదర్శనం అని అన్నారు. నేను డాక్టర్ను అని చెప్పుకుంటున్న ఆయన అల్జీమర్స్ వ్యాధితో అంటే జ్ఞాపకశక్తి లేకపోవడం అనే వ్యాధితో బాధపడుతున్నారని ముందు దానికి వైద్యం చేయించుకోవాలని జువాడి కృష్ణారావు సూచించారు. గతంలోనీ తండ్రి కోరుట్ల మాజీ ఎమ్మెల్యే ఒక వ్యక్తికి భూమి అమ్ముతాను అని చెప్పి అగ్రిమెంట్ చేయించి డబ్బులు తీసుకుని ఇంకో వ్యక్తి పేరున భూమి రిజిస్ట్రేషన్ చేశారని అన్నారు కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ తన కుటుంబానికి సంబంధించిన అవినీతి ఆరోపణలపై ఎక్కడైనా బహిరంగ చర్చకువస్తే తానుఅందుకు సిద్ధంగా ఉన్నానని సంజయ్ నువ్వే బహిరంగ చర్చకు వేదిక సమయం నిర్ణయించు ఆ సమయానికి నేను మీ కుటుంబం చేసిన పూర్తి అవినీతి మోసాల సంబంధించిన పూర్తి సాక్షాదారాలను తీసుకొని అక్కడికి వస్తాను అని కృష్ణారావు సవాల్ విసిరారు నీకు దమ్ముంటే మాపై చేసిన అవినీతి ఆరోపణలు కూడా నీవు నిర్ణయించిన తేదీ నీవు నిర్వహించిన వేదికపైనే నిరూపించు అని అన్నారు.



# రేణుక ఎల్లమ్మ దేవాలయ నిర్మాణానికి ఎంపీపీ చేయూత

**సూర్య- కోరుట్ల**

కోరుట్ల మండలంలోని చిన్న మెట్పల్లి గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న రేణుక ఎల్లమ్మ దేవాలయ నిర్మాణానికి ఎంపీపీ తోట నారాయణ తన వంతు సహాయంగా 25 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని బుధవారం అందిఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బాస గంగారెడ్డి ,కో ఆప్షన్ సభ్యుడుకయ్యం, గౌడ సంఘ సభ్యులు మారుతి, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# విత్తన కొనుగోళ్లపై అవగాహన సదస్సు

**సూర్య, ఇల్లందకుంట**

రైతులు ఈ వానాకాలంలో విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై మండలంలోని రాచపల్లి గ్రామంలో వ్యవసాయ అధికారులు రైతులకు బుధవారం అవగాహన కల్పించారు. రైతు సోదరులు విత్తనాలు కొనే ముందు వాటికి సంబంధించిన బిల్ రసీదులను తప్పనిసరిగా తీసుకోవాలని, అధీకృత లైసెన్స్ కలిగిన విత్తన డీలర్ల వద్ద నుండే ధృవీకరించిన విత్తనాలను కొనుగోలు చేయాలని, తీసుకున్న బిల్లులను పంట కోసే వరకు రైతులు తమ వద్ద భద్రపరుచుకోవాలని, అలాగే తీసుకున్న బిల్ రసీదు మీద విత్తన కంపెనీ పేరు, విత్తన రకం, బ్యాచ్ నెంబర్ , లాట్ నెంబర్, రేటు ఉండాలన్నారు. అంతేకాకుండా విత్తన ప్యాకెట్ మీద తయారైన తేదీ, కాలం ముగిసిన తేదీలను చూసుకోవాలన్నారు. గ్రామాలలో ఎక్కువ ధరలకు అమ్మే వారి వివరాలను వ్యవసాయదారులకు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# మూగజీవాల దాహార్తి తీరుస్తున్న కమీషనర్

## - పట్టణంలో పలుచోట్ల నీటి తొట్టిల ఏర్పాటు

## - స్ఫూర్తిగా నిలుస్తున్న కోరుట్ల బల్దియా కమీషనర్

**సూర్య, కోరుట్ల టౌన్**

ఆయన పట్టణ బల్దియా కమిషనర్ . పట్టణ ప్రజల కనీస అవసరాలు తీర్చే బాధ్యతలు నిర్వర్తిస్తూనే మూగజీవాల బాగోగులు కూడా చూస్తున్నారు. మానవత్వాన్ని మించిన మంచి తనంతో వేసవిలో మూగజీవాల దప్పిక తీరుస్తూ భేష్ అనిపించుకుం టున్నారు. సాటి మనిషి గురించి ఆలోచించని నేటి సమాజంలో ఇలాంటి వ్యక్తులు ఉండ డం నిజంగా అరుదే అయినా వారి నుండి ఎంతో కొంత మంది స్ఫూర్తిపొందడం మాత్రం ఖాయం. వివరా ల్లోకి వెళితే.. బట్టు తిరుపతి కోరుట్ల మున్సిపల్ కమీషనర్ గా విధులు నిర్వర్తిస్తున్నారు. తన విధుల్లో భాగంగా పరిశుభ్రమైన పట్టణాన్ని, ప్రజలందరికీ కనీస వసతులను కల్పించడం కోసం కృషి చేస్తున్న తిరుపతి తీరిక లేని విధుల్లోనూ మూగ జీవాల గురించి ఆలోచిస్తున్నారు. ముఖ్యంగా వేసవి కాలంలో దాహానికి మనమే కాకుండా పశువులు, జంతు వులు, పక్షులు పడే ఇబ్బందుల గురించి ఆలోచించిన తిరుపతి ఒక మంచి కార్యక్రమం చేపట్టారు. పట్టణంలోని పలు ప్రాంతాలు పశుపక్షాదులు, వీధి శునకాలు, ఇతరత్రా జంతువుల వేసవి దాహార్తిని తీర్చడం



కోసం నీటి తొట్టిలను ఏర్పాటు చేయించారు. ప్రతి రోజూ ట్యాంకర్ ద్వారా ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన నీటి తొట్టిలను మంచి నీటితో నింపేలా చర్యలు తీసుక ంటున్నారు. ఈ క్రమం లో పశువులు, ఇతరత్రా జంతువులతో పాటు పక్షులకు కూడా దాహం తీరే మంచి మార్గం దొరికినట్లయింది. కమీషనర్ చేపట్టిన ఈ కార్యక్ర మానికి పట్టణ ప్రజల నుండి మంచి ప్రశంసలు వస్తున్నాయి. ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాల్లో ఇలా పశుపక్షాదుల కోసం చిన్న పాత్రల్లో నీటిని ఉంచితే వాటికి ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని ఈ సందర్భంగా తిరుపతి కోరుతున్నారు.





# ఏ ఎన్ ఎం కుటుంబానికి అండగా నిలిచిన ఆర్ బి ఎస్ కె ఉద్యోగులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

నల్గొండ జిల్లా దేవరకొండ డివిజన్ ఆర్ బి ఎస్ కే మొబైల్ హెల్త్ టీంలో , నేషనల్ హెల్త్ మిషన్లో కాంట్రాక్ట్ ఏఎన్ఎంగా విధులు నిర్వహిస్తున్న అసియా బేగం ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందారు.ప్రధానంగా నేషనల్ హెల్త్ మిషన్లో పనిచేసే కాంట్రాక్టు ఉద్యోగులకు ఎలాంటి ఇన్సూరెన్స్ , రిస్క్ ఎలివేన్స్ లేకపోవడంతో నేషనల్ హెల్త్ మిషన్లో పనిచేసే వివిధ కేడర్ ఉద్యోగులు, ఆర్బిఎస్కె స్టాఫ్ ఉద్యోగులందరూ కలిసి రూ.285,000 /- రెండు లక్షల ఎనభై ఐదు వేల రూపాయలను మృతురాలు ఆసియా బేగం కుటుంబానికి చెక్కు రూపంలో అందించారు. ముఖ్యంగా ఆసియా బేగం ఆరు నెలల పాప పోషణ నిమిత్తము ఇట్టి మొత్తాన్ని అమ్మమ్మకు , తండ్రికి ఆర్బీఎస్కె రాష్ట్ర కార్యవర్గం చెక్ రూపంలో అందించింది . ఈ సందర్భంగా ఆసియా బేగం కుటుంబ సభ్యులు ఇచ్చిన మొత్తాన్ని పాప పేరు మీద ఫిక్స్ డిపాడ్ చేసి , ఆమె భవిష్యత్తుకు తగిన తోడ్పాటును అందిస్తామని పాప అమ్మమ్మ,తండ్రి ఆర్.బి.ఎస్.కె ప్రతినిధులకు హామీ ఇచ్చారు. .నేషనల్



హెల్త్ మిషన్ గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ కాంట్రాక్టు ఉద్యోగులకు రిస్క్ అలవెన్స్ , హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ఆర్.బి.ఎస్.కె అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర ఆర్బిఎస్కె గౌరవాధ్యక్షులు డాక్టర్ వలబోజు మోహన్ రావు ,అధ్యక్షులు డాక్టర్ గుండా రవీందర్,. ఆర్ బి ఎస్ కే రాష్ట్ర కోశాధికారి డాక్టర్ బి దుర్గాప్రసాద్ , దేవరకొండ మెడికల్ ఆఫీసర్ ఆర్ బి ఎస్ కే డాక్టర్ ఎస్ కే రసూల్ ,మెడికల్ ఆఫీసర్ రాష్ట్ర పల్లె దవఖానాల మెడికల్ ఆఫీసర్ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ వీరేంద్రనాథ్ ,ఫార్మసిస్టులు ఆర్ యాదగిరి ,వి బాలరాజు, ఎస్ సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద బీమా చెక్కు పంపిణి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ విధులు నిర్వహిస్తూ ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో మృతి చెందిన మహిళ హెూం గార్డ్ రాధా కుటుంబానికి అదనపు ఎస్పీ వినోద్ కుమార్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో యాక్సిడెంటల్ డెత్ కింద మంజూరు కాబడిన ఇన్సూరెన్స్ ముప్పై లక్షల రూపాయల చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. రాధా కుటుంబా నికి పోలీస్ శాఖ తరుపున పూర్తి సహకారం అందిస్తూ వారి కుటుంబానికి భరోసా కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యాక్సిస్ బ్యాంక్ మేనేజర్ ఎం.డి అక్బర్, ఆపరేషన్ మేనేజర్ కె రామానుజ సేల్స్ మేనేజర్ ఎం.డి సుఫియాన్, యాక్సిస్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు సంక్షేమానికి దేవన్న కృషి హర్షణీయం

- నూతన కార్యవర్గ సభ్యులు
- తెలంగాణ రాష్ట్రంలో 24 శాతం 60 లక్షల మంది జనాభా ఉన్న మున్నూరు కాపులు
- కులం కోసం రెండు దశాబ్దాలుగా పనిచేస్తున్న రాజన్న సిరిసిల్ల జిల్లా గడ్డ....! ఇది కొండ దేవన్న అడ్డా...!!
- తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు : కొండ దేవయ్య

**సూర్య,వేములవాడ టౌన్**



మున్నూరు కాపు సామాజిక వర్గం సంక్షేమం కోసం రెండు దశాబ్దాలుగా కృషి చేస్తున్న రాజన్న సిరిసిల్ల జిల్లా గడ్డ ఇది కొండ దేవన్న గడ్డా అనితెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య అన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లా మున్నూరు కాపు సంఘం నూతన కమిటీని వేములవాడ శ్రీ రాజరాజేశ్వరి నిత్య అన్నదాన సత్రంలో బుధవారం ఎన్నికల నిబంధనల ప్రకారం ఏకగ్రీవంగా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్ మాట్లాడుతూ మన రాష్ట్రంలో అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల అనంతరం రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా రాజన్న సిరిసిల్ల జిల్లా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందని,గత రెండు దశాబ్దాలుగా మున్నూరు కాపు సామాజిక వర్గం సంక్షేమం కోసం పనిచేస్తున్నానని,మన సామాజిక వర్గం తెలంగాణ రాష్ట్రంలో 24 శాతం 60 లక్షల మంది జనాభా ఉన్నామన్నారు. కుల బాంధవుల అందరి సహకారంతో మున్నూరుకాపు రాష్ట్ర సంఘం ముందుకు పోతుందని,జిల్లా కమిటీ మూడు సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలు నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు.ఈసారి ఒక సంవత్సరం పదవీకాలం ఎక్కువ అయిందన్నారు.ఆడ్ హక్ కమిటీ ఎన్నికల కమిటీలను ఏర్పాటు చేసుకొని,వారిచే నూతన కమిటీని రాజన్న సిరిసిల్ల జిల్లాలోని మున్నూరు కాపు కుల బాంధవుల సహకారంతో ఎన్నికల నిబంధనల ప్రకారం ఏకగ్రీవంగా ఎన్నుకొని ఇతర 33 జిల్లాలకు ఆదర్శంగా నిలిచినందుకు ఆయన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.మున్నూరు కాపు వేములవాడ శ్రీ రాజరాజేశ్వరి నిత్య అన్నదాన సత్రంలో బుధవారం మున్నూరు కాపు సంఘం పూర్తిస్థాయి కార్యవర్గం ఎంపిక చేయుటకు రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్ సమక్షంలో ఎన్నికల కమిటీ 13 మండలాల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శుల,గ్రామ శాఖ అధ్యక్షుల,కార్యదర్శుల సమక్షంలో బుధవారం సమావేశం ఏర్పాటు చేసి అన్ని మండలాలకు తగిన ప్రాధాన్యతనిస్తూ కార్యవర్గం ఎంపిక చేసి ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.సిరిసిల్ల జిల్లా అధ్యక్షులుగా బొప్ప దేవయ్య పటేల్,ప్రధాన కార్యదర్శిగా పోంశెట్టి శంకర్ పటేల్,ఉపాధ్యక్షులుగా దుమాల శ్రీనివాస్ పటేల్, నామాల పోశెట్టి పటేల్, ఉడతల వెంకటేశం పటేల్, కోశాధికారిగా తడకల దేవరాజు పటేల్, సంయుక్త కార్యదర్శిగా మెంగని మహేందర్ పటేల్, ఎర్రం మల్లయ్య పటేల్, చిందం రమేష్ పటేల్,నిర్వహణ కార్యదర్శులుగా భూష రాజు పటేల్,వేల్పుల తిరుపతి పటేల్,ప్రచార కార్యదర్శులుగా బండారి బాల్ రెడ్డి పటేల్,శ్రీనివాస్ పటేల్, చందనాల శ్రీనివాస్ పటేల్, ఆవారి రమేష్ పటేల్ , కార్యవర్గ సభ్యులుగా బాపురెడ్డి పటేల్,లక్ష్మణ్ పటేల్,కాసర్ల దేవేందర్ పటేల్, చిలుకల గంగాధర్ పటేల్,మేకార్తి శ్రీనివాస్ పటేల్,రాధా అంజయ్య పటేల్,లీగల్ సెల్ చైర్ పర్సన్ గా గుర్రం ఆంజనేయులు పటేల్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అడ్ హక్ కమిటీ జిల్లా అధ్యక్షులు అగ్గి రాములు పటేల్ కమిటీ సభ్యులతో కలిసి సమావేశంలో ప్రకటించారు. అనంతరం వారికి నియామక పత్రాలను రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్ చేతుల మీదుగా అందజేశారు, ఈ సమావేశంలో జిల్లా మున్నూరు కాపు సంఘం ప్రతినిధులు చిలుక రమేష్ పటేల్,కూరగాయల కోమురయ్య,తదితరులు పాల్గొన్నారు,





## సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి...

**- ఎల్లారెడ్డిపేట సిఐ శ్రీనివాస్ గౌడ్**

**సూర్య గంభీరావుపేట**



సమాజంలో పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎల్లారెడ్డిపేట సిఐ శ్రీనివాస్ గౌడ్ ప్రజలకు సూచించారు. ఏదైనా సమస్య ఎదురైనప్పుడు పోలీసుల సాయం పొందాల్సి వస్తే, వెంటనే డయల్-100కు కాల్ చేయాలని చెప్పారు. గంభీరావుపేట మండలం గజాసింగవరం గ్రామంలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. అపరిచితుల నుంచి ఏపికే అప్,ఎస్ఎంఎస్, ఈ మెయిల్, వాట్సప్‌ల ద్వారా వచ్చే బ్లూ కలర్ లింక్స్‌ను క్లిక్ చేస్తే, మీ మొబైల్‌లోని డేటా మొత్తం సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి పోతుందని హెచ్చరించారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930కు కాల్ చేయాలన్నారు. మాదక ద్రవ్యాల వినియోగంతో జరిగే నష్టాలు, పోక్సో కేసుల పర్యవసానాలు, సీసీ కెమెరాల ఉపయోగాలు, మైనర్లు వాహనాలు నడపవద్దని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అవహగాహన కల్పించారు. ఎస్సై రామ్మోహన్, ఏఎస్సై బాబు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చార్ ధామ్‌లో హుజురాబాద్ వ్యాపారి కృష్ణమూర్తి మృతి

**సూర్య, హుజురాబాద్**



చార్ధామ్ యాత్రకు వెళ్లి హుజురాబాద్ పట్టణానికి చెందిన ఆయిల్ మిల్ వ్యాపారి నార్ల కృష్ణమూర్తి (70) బుధవారం గుండెపోటుతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఇటీవల బద్రీనాథ్, కేదారినాథ్, అమర్నాథ్ తదితర పుణ్యక్షేత్రాలు సందర్శించుకునేందుకు ఇతర యాత్రికులతో కలిసి ఆయన వెళ్లారు. కానీ అస్వస్థతకు గుండెపోటుతో గురై కృష్ణమూర్తి గురించి చెందినట్లు వారు తెలిపారు. కాగా మృతునికి భార్య, ఒక కుమారుడు నలుగురు కుమార్తెలు ఉన్నారు. కృష్ణమూర్తి మృతి పట్ల పలువురు వ్యాపారవేత్తలు సంతాపం వ్యక్తం చేశారు.

## అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

**సూర్య, వేములవాడ**

రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ పట్టణ పరిధిలోని కోనాయిపల్లి గ్రామంలో లక్కమారి మున్నూరు కాపు వారి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన పోచమ్మ బోనాల మహోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# వేములవాడ పట్టణంలో స్వైర విహారం చేస్తున్న శునకాలు

**పట్టణంలో పెరిగిన వీధి కుక్కలు**
**- రోడ్లపై గుంపులు గుంపులుగా సంచారం**
**- కొన్నిచోట్ల గొర్రెలు, మేకలపై,ఆవులపై దాడులు**
**- భయాందోళనలో పట్టణ ప్రజలు**
**- మున్సిపల్ అధికారులు చొరవ తీసుకొని కుక్కల బెడద నుండి కాపాడాలి**
**- విశ్వహిందూ పరిషత్ నాయకులు : గడప కిషోర్**

**సూర్య, వేములవాడ టౌన్**

రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణంలో వీధి కుక్కల సంచారం ఎక్కువైంది. రాత్రి-పగలు తేడా లేకుండా తిరుగుతున్నాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఒక్కో వార్డులో /అర్బన్ గ్రామాల్లో దాదాపుగా 100 కుక్కలు ఉన్నాయి. చాలా గ్రామాల్లో మూగజీవాలు,కోళ్లు, మేకపిల్లలను చంపి తింటున్నాయి.అంతేకాకుండా చాలా మంది కుక్కకాటుకు గురవుతున్నారు.రాత్రివేళల్లో అరుస్తుండడంతో నిద్రపట్టని పరిస్థితులు నెలకొంటున్నాయి. ఆరుబయట ఆడుకునేందుకు వెళ్లిన చిన్నారులను ఏం చేస్తాయో అనే భయంతో ప్రజలు బిక్కుబిక్కుమంటున్నారు. రోడ్లపై తిరుగుతున్న, వాహనాలపై వెళ్తున్న వారిని వెంబడిస్తున్నాయి. మున్సిపల్ పరిధిలోని వార్డుల్లో/అర్బన్ గ్రామాల్లో కుక్కలు లేకుండా చర్యలు తీసుకోవాలని విశ్వహిందూ పరిషత్ నాయకులు గడప కిశోర్ రావు, స్థానిక ప్రజల పక్షాన కోరుతున్నారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకోవావల్సిన అవసరం ఉందని,వేములవాడ మున్సిపల్ పరిధితో పాటుగా రూరల్ మండలంలోని గ్రామాల్లోనూ, సమీపంలోని కల్వర్టుల వద్ద, చెరువుల వద్ద,కోళ్ల వ్యర్థాలు తింటున్న కుక్కలు వాహనదారులపైకి వస్తున్నాయి. రోడ్డు పక్కన వ్యర్థాలు పారబోయవద్దని





అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు చెబుతున్నారని అన్నారు. సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని కుక్కల బెడద నుండి కాపాడాలని విశ్వహిందూ పరిషత్ నాయకులు గడప కిషోర్ రావు కోరారు.

**మూగజీవాలను చంపుతున్నాయి...**

**- సామాజిక కార్యకర్త: విశాల్ కుమార్**



ఎవరూ లేని సమయంలో కుక్కలు మూగజీవాలను చంపి దూరం తీసుకెళ్లి తింటున్నాయి. అలాగే రోడ్లపైకి వెళ్లిన వారిని కరుస్తున్నాయి.ఇటీవల పాఠశాల నుండి వస్తున్న క్రమంలో ఓ బాలుడిని కుక్కలు కరువడం జరిగిందని, అధికారులు గ్రామాల్లో కుక్కలు లేకుండా చర్యలు తీసుకోవాలి. కుక్కలకు సంతానోత్పత్తి కలగకుండా చూడాలి. ఈ విషయాలపై అధికారులు వెంటనే స్పందించి కుక్కలను అరికట్టాలని సామాజిక కార్యకర్త విశాల్ కుమార్ విజ్ఞప్తి చేశారు.